# మనం
## నల్లగొండ
సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 25 | మార్చి | 2023 | పేజీలు :7




## కాపుగల్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జాతీయ నాణ్యతా ప్రమాణాల అవార్డు




**కోదాడ, మార్చి 24 (మనం న్యూస్) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, కాపుగల్లుని జాతీయ నాణ్యతా ప్రమాణాల అవార్డు వరించింది. కేంద్ర బృందం ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశీలనలో 85.2 శాతం తో సూర్యాపేట జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో మొదటి స్థానంలో నిలిచింది.ఈ అవార్డు రావడం పట్ల జిల్లా అసంక్రమిత వ్యాధుల నివారణ అధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి హర్షం చేశారు.ఆరోగ్య కేంద్ర సిబ్బంది కృషితో,జిల్లా అధికారుల సహకారంతో సాద్యమైనట్లు వారు తెలియజేశారు.

# రైతు రంగాన్ని రక్షించేందుకే బీఆర్‌యస్



- దేశానికి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వమే శరణ్యం
- హస్తినలో రైతు పోరాటాలు ముఖ్యమంత్రి కేసీఆర్ ని కదిలించింది
- మానవీయ కోణంలోనే సరిహద్దు ప్రాంతాల్లో రైతాంగానికి బాసట
- కుట్రలను,కుతంత్రాలను ఛేదించి ప్రాజెక్ట్ ల నిర్మాణం
- విద్యుత్ సరఫరాను నియంత్రణకై మోడీ సర్కార్ రూట్ మ్యాప్
- అయినా తెలంగాణాలో ఆగని నిరంతర విద్యుత్ సరఫరా
- వ్యవసాయ రంగంలో నల్లగొండ జిల్లా అద్భుతమైన ప్రగతి
- కరువు జిల్లాలో రికార్డ్ సృష్టించిన వరి దిగుబడి
- ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే అందుకు కారణం
- కేసిఆర్ వెంటే నాడు,నేడు,రేపు ఉమ్మడి నల్లగొండ జిల్లా
- రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

**నల్లగొండ, మార్చి 24 (మనం ప్రతినిధి) :** రైతు రంగాన్ని పరిరక్షించేందుకే టి ఆర్ యస్ బి ఆర్ యస్ గా రూపాంతరం చెందిందని రాష్ట్ర విద్యుత్ శాఖామంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి స్పష్టం చేశారు. సహకార బ్యాంకు పాలక మండలి మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సహకార ఆత్మీయ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హస్తిన కేంద్రంగా జరుగుతున్న రైతాంగా పోరాటాలు ముఖ్యమంత్రి కేసీఆర్ ను కదిలించాయన్నారు.ఏ పని మొదలు పెట్టిన దార్శనికత ఉంటుందని ఆయన చెప్పారు.తెలంగాణా ఉద్యమం మొదలు పెట్టిన రోజున ప్రపంచంలో ఎవరు పడనన్ని తిట్లు,చెప్పుకోలేని శాపనార్థాలు కేసీఆర్ ను వెంటడాయన్నారు. అయినా మొక్కవోని ధైర్యంతో తెలంగాణా సాధించిన పట్టు వదలని విక్రమార్కుడు ముఖ్యమంత్రి కేసీఆర్ అని ఆయన కొనియాడారు.అదే స్థైర్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ హస్తినకు బయలు దేరారని ఆయన తెలిపారు. ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వం దేశానికి శరణ్యం అని అన్ని వర్గాలు గుర్తించాయన్నారు.నల్లగొండ జిల్లా సహకార బ్యాంక్ చైర్మన్ గా మూడు సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పాలక వర్గం శుక్రవారం నల్లగొండ లో నిర్వహించిన సహకార బంధువుల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి జగదీష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్ రెడ్డి,శాసనసభ్యులు యన్.భాస్కర్ రావు కార్పొరేషన్ చైర్మన్ లు తిప్పన విజయ సింహా రెడ్డి,కంచర్ల రామకృష్ణారెడ్డి, దూదిమెట్ల బాలరాజు యాదవ్ డిసియంయస్ చైర్మన్ వట్టి జానయ్య యాదవ్,నల్లగొండ-రంగారెడ్డి పాల ఉత్పత్తి దారుల సమాఖ్య చైర్మన్ శ్రీకర్ రెడ్డి,ఆప్కాబ్ మాజీ చైర్మన్ విజయేందర్ రెడ్డి,మోతె సోమిరెడ్డి,పల్లా ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ మానవీయ కోణంలోనే సరిహద్దు రాష్ట్రాలలో రైతాంగానికి ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. విద్యుత్ సరఫరా నియంత్రణకు మోడీ సర్కార్ మోకాలొడ్డుతున్నా తెలంగాణా లో వ్యవసాయానికి 24 గంటల నాణ్యమైన నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు.కుట్రలు కుతంత్రలను ఛేదించి కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దని ఆయన కొనియాడారు. వ్యవసాయ రంగంలో నల్లగొండ జిల్లా అద్భుతమైన ఫలితాలు సాదించిందన్నారు. కరువు జిల్లా గా ఘనతి కెక్కిన..

**వివరాలు 2లో..**

# చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

**సూర్యాపేట, మార్చి 24 మనం ప్రతినిధిః**



చట్టాన్ని ఉల్లంఘిస్తే ఎంతటి వారిపైనైన చర్యలు తప్పవని ఎస్పీ రాజేంద్రప్రసాద్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యలయంలో పట్టణంలోని ప్రయివేటు ఆసుపత్రుల సీనియర్ వైద్యులు, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... లింగనిర్ధారణ, పిండ విచ్ఛిత్తీతో పట్టణ ఆసుపత్రులు, స్కానింగ్, డయాగ్నస్టిక్ సెంటర్లు మెడికల్ రంగం వివాదస్పదం అవుతుందని, ఇలాంటి పరిస్థితుల వలన వైద్యరంగం సమాజంలో విశ్వాసం కొలుపోతుందని, ప్రజలు భయందోళనకు గురి అవుతున్నారని అనారు. ఇలాంటి చర్యల వలన అభివృద్ధి చెందుతున్న నూతన జిల్లా కేంద్రానికి చెడ్డ పేరు వస్తుందని తెలిపారు. పట్టణ వైద్యులు, ఆసుపత్రులు వృత్తిలో నీతిని కలిగి ఉండాలని కొరారు. ఆసుపత్రులలో పని చేసే సిబ్బంది చట్ట ఉల్లంఘన చర్యలకు పాల్పడకుండా జగ్రత్త పడాలని సూచించారు. గ్రామీణ వైద్యులను ప్రోత్సహించ వద్దని దవఖానలో ప్రజల సంక్షేమం ఆరోగ్యం దృష్ట్యా మంచి చర్యలను తీసుకోవాలని, వైద్య వృత్తి ఎంతో పవిత్రమైందని, ప్రజలు వైద్యులలో దైవాన్ని చూస్తారని అలాంటి విశ్వాసాన్ని ప్రజల్లో కొల్పోవద్దని పేర్కొన్నారు. లింగ నిర్ధారణ, పిండ విచ్ఛిత్తి విషయంలో చట్టాన్ని ఉల్లంఘించే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడే ఆసుపత్రులపై నిఘా పెంచుతామని తెలిపారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచీ శ్రీనివాస్, పట్టణ సీఐ రాజశేఖర్, పట్టణ వైద్యులు తదితరులు పాల్గోన్నారు.

# మార్కెట్‌కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమం విజయవంతం చేయాలి

**– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

**హుజూర్‌నగర్,మార్చి24,మనంన్యూస్ః** హుజూర్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం నేడు ప్రమాణస్వీకారం చేయనున్నది. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చేస్తున్న ఏర్పాట్లను శుక్రవారం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి, డిఎస్పీ వెంకటేశ్వర్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ.... నియోజకవర్గ పరిధిలోని ముఖ్యనాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకార కార్యక్రమానికి అధిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని కోరారు. సభ ప్రాంగణం పార్కింగ్ స్థలాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, జెడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ముడెం గోపిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, సీఐ రామలింగారెడ్డి, ఎస్ఐ కట్టా వెంకట్‌రెడ్డి, మార్కెట్‌కమిటీ అధికారులు పాల్గొన్నారు.



# సంత్ సేవాలాల్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలి

**– మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి**




**సంస్థాన్ నారాయణపురం, మార్చి 24 (మనం న్యూస్):** గిరిజనుల ఆరాధ్య దైవమైన సంత్ సేవాలాల్ ను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. మునుగోడు నియోజకవర్గ స్థాయి సంత్ సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలను శుక్రవారం మండల కేంద్రంలోని జైహింద్ గార్డెన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గారు మాట్లాడారు. సేవాలాల్ ఆశయాలను టిఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు తీసుకుపోతుందన్నారు. సేవాలాల్ గిరిజనుల అభివృద్ధిని కోరుకుంటే టిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. ప్రతి గిరిజన తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వం దని అన్నారు. ప్రతి తండాలో గ్రామపంచాయతీ భవనంతో పాటు సిసి రోడ్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. గిరిజనుల అభివృద్ధిలో భాగంగా రూ.1కోటి50 లక్షలతో బంజారా భవన్, గిరిజన ఆశ్రమ పాఠశాల ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తన సొంత నిధులు రూ.10 లక్షలు తో సంతు సేవాలాల్ మందిరం నిర్మిస్తానన్నారు, ఈ కార్యక్రమంలలో పలువురు ఎంపీపీలు, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతు రంగాన్ని రక్షించేందుకే బిఆర్‌యస్

**మొదటీ పేజీ తరువాయి**

నల్లగొండ జిల్లాలో నేడు వరి దిగుబడిలో రికార్డ్ సృష్టించడమే ఇందుకు నిదర్శనమన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ తీసుకున్న నిర్ణయాలే ఇందుకు నిదర్శనమన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ వెంటే నాడు ఉద్యమం లో 2014,2018 లో ముఖ్యమంత్రి కేసీఆర్ వెంట నడిచిన ఉమ్మడి నల్గొండ జిల్లా రైతాంగం రేపటి రోజున కుడా కేసీఆర్ కు బాసట గా నిలుస్తురాని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రరమంలో టెస్కాప్ రాష్ట్ర చైర్మన్ కొండూరు రవీందర్రావు, డిసిసిబి జిల్లా చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, మిర్యాలగూడ ఎమ్మెల్యే ఎన్ భాస్కరరావు, కార్పొరేషన్ లో చైర్మన్లు కంచర్ల రామకృష్ణారెడ్డి, దూదిమెట్ల బాలరాజు యాదవ్, తిప్పన విజయసింహారెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వడ్డే జానయ్య యాదవ్, డిసిసిబి మాజీ చైర్మన్లు సోమిరెడ్డి ఎడవెల్లి విజయేందర్ రెడ్డి, నార్మల్ చైర్మన్ శ్రీకర్ రెడ్డి, బ్యాంక్ సీఈఓ మదన్ మోహన్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# గ్రామాలభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట: ఎమ్మెల్యే

**....సర్పంచులకు ఉత్తమ అవార్డుల అందజేత**



**చింతపల్లి మార్చి 24 (మనం న్యూస్):** గ్రామాలభివృద్ధికి సీఎం కేసీఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని దేవరకొండశాసనసభ్యులు రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఎంపీపీ కొండూరి భవానీ పవన్ కుమార్ ఆధ్వర్యంలో చింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సర్పంచులకు జాతీయ అవార్డులు అందజేశారు. ఈ మేరకుఆయన మాట్లాడుతూ.....ప్రతి గ్రామంలో ప్రజలకు మౌళిక వసతి సౌకర్యాల కల్పన కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నల్గొండ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాడింగ్ కమిటీ చైర్మన్, చింతపల్లిజడ్పీటీసీ సభ్యురాలు కంకణాల ప్రవీణ వెంకట్ రెడ్డి, ఎంపీడీవో రాజు, తదితరులు పాల్గొన్నారు.

# మండల స్థాయి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



**కోదాడ, మార్చి 24 (మనం న్యూస్) :** గ్రామాల అభివృద్ధితోనే గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుందని జాతిపిత మహాత్మా గాంధీ కన్న కలలకు ముఖ్యమంత్రి కేసీఆర్ సాకారం చేస్తున్నారని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.శుక్రవారం కోదాడ పట్టణంలోని మేళ్లచెరువు కాశినాథం ఫంక్షన్ హాల్ లో పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన.దయాల్ ఉపాధ్యాయ పంచాయతీ సతత్ వికాస్ పురస్కారాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొని అవార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమన్నారు.గత పాలకుల కాలంలో గ్రామాలు వెనుకబడిపోయాయన్నారు.బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల ముఖ చిత్రాలను మార్చివేసింది అన్నారు.గ్రామ పంచాయతీలకు నెలనెల నిధులు మంజూరు చేస్తూ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు.నేడు గ్రామాలు పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందాయి అన్నారు.గ్రామాల్లో రోడ్లు,మంచినీరు విద్యుత్తు ప్రాథమిక విద్యా,ప్రాథమిక ఆరోగ్య వంటి అన్ని సౌకర్యాలు ఉన్నాయన్నారు.గ్రామాలు అభివృద్ధిలో పోటీపడాలన్నారు.అభివృద్ధి చెందిన గ్రామపంచాయతీలను గుర్తించి ప్రభుత్వం అవార్డులు అందజేస్తుందన్నారు.అవార్డు పొందిన గ్రామపంచాయతీలకు మరిన్ని నిధులు వస్తాయన్నారు.ఈ సందర్భంగా పలు గ్రామపంచాయతీలకు అవార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపిఓ యాదయ్య,ఆర్డిఓ కిషోర్ కుమార్,ఎంపీపీలు చింత కవిత రాధారెడ్డి,చుందూరు వెంకటేశ్వర్లు, యాతాకుల జ్యోతి మధుబాబు,ఎలక బిందు నరేందర్ రెడ్డి,జెడ్పిట ీసిలు కృష్ణకుమారి శేషు,బాణాల కవిత నాగరాజు,డిఎల్పిఓ శ్రీరాములు,ఎంపీడీవోలు ,ఎమ్మార్వోలు ,ఎంపీఓలు,ఆయా గ్రామాల సర్పంచులు,ఎంపిటీసీలు, పాలకవర్గ సభ్యులు,ఆయా శాఖ అధికారులు,బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గౌడుకొండ్ల గ్రామ సర్పంచ్ శ్రీదేవీ శ్రీనివాస్‌కు మొదటి జాతీయ అవార్డు గ్రహీత

**చింతపల్లి మార్చి 24(మనం న్యూస్):** చింతపల్లి మండలం గౌడుకొండ్ల గ్రామ సర్పంచ్ కొండూరి శ్రీదేవీ శ్రీనివాస్‌కు మొదటి జాతీయ అవార్డును ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ చేతుల మీదుగా శుక్రవారం స్వీకరించారు.ఈ మేరకు గౌడుకొండ్ల 9వ వార్డు సభ్యులు మామిడి మాధవి పరమేష్ అవార్డు స్వీకరించడం ఎంతో సంతోషయకర ంగా ఉందన్నారు. గౌడుకొండ్లను మండలంలోనే ఆదర్శగ్రామంగా తీర్చిదిద్దడం జరుగుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఉత్తమ లాబ్ టెక్నీషియన్‌గా అంజయ్య



**నాగార్జునసాగర్, మార్చి 24 (మనం న్యూస్) :** క్షయ వ్యాధి నివారణ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన కార్యక్రమంలో నాగార్జునసాగర్ లోని కమలా నెహ్రూ ఏరియా ఆసుపత్రిలో ల్యాబ్ టెక్నీషియన్ గా పనిచేస్తున్న అంజయ్యకు జిల్లాస్థాయిలో ఉత్తమ లాబ్ టెక్నీషియన్ గా అవార్డు, ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శుక్రవారం నాడు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ కొండలరావు చేతులమీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారి డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఉత్తమ ల్యాబ్ టెక్నీషియన్ గా అవార్డు అందుకున్న అంజయ్యను ఆసుపత్రి డాక్టర్లు ,సిబ్బంది అభినందించారు.

# చికిత్స పొందుతూ గీతకార్మికుడు మృతి

**....మధనాపురం గ్రామంలో అలుముకున్న విషాదఛాయలు**



**చింతపల్లి మార్చి 24(మనం న్యూస్):** చికిత్స పొందుతూ కల్లుగీత కార్మికుడు మృతి చెందిన ఘటన మండలంలోశుక్రవారం చోటు చేసుకోంది. చింతపల్లి ఎస్సై బాలకృష్ణ తెలిపిన కథనం ప్రకారం...నల్గొండ జిల్లా చింతపల్లి మండలం మధనాపురం గ్రామానికి చెందిన ముద్దం వెంకటయ్య(45) స్వంత పని చేసుకుంటూ జీవితం సాగిస్తున్నారు.ఈ మేరకు ఈ నెల 12న యథావిధిగా కల్లు తీయుట కోసం తాటిచెట్టు ప్రమాదవాశత్తు జారీ కింద పడ్డారు. స్థానికులు గమనించి కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. కుటుంబ సభ్యులు, స్థానికులు చికిత్స నిమిత్తంఆస్పటల్‌కు తరలించారు. చికిత్స పొందుతూ వెంకటయ్య మృతి చెందినట్లు వైద్యులు శుక్రవారం ధృవీకరించారు.మృతుడి భార్య ముద్దం పోషమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సైతెలిపారు.

# ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని విద్యార్థినిలకు డ్రాయింగ్ పోటీలు



**భువనగిరి, మార్చి 24 (మనం న్యూస్):** స్థానిక గంజ్ హై స్కూల్ ప్రాంగణంలో ప్రపంచ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం 9, 10వ తరగతి విద్యార్థులకు ఎస్సే రైటింగ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా 17వ వార్డు కౌన్సిలర్ చెన్న స్వాతి మహేష్ మరియు 34 వ వార్డ్ కౌన్సిలర్ కోళ్ల దుర్గా భవాని హాజరై గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ సూపర్వైజర్ పద్మ, గంజ్ హై స్కూలు ప్రధానోపాధ్యాయుడు మహేందర్, ఉపేంద్ర, అంగన్వాడీ టీచర్స్ ప్రమీల, నాగమణి, పద్మ, రుక్మిణి సునీత, శారద, ఇందిరా, సిబ్బంది పాల్గొన్నారు

# ఎట్టకేలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రారంభం

## – ప్రత్యేక పూజలు నిర్వహించిన కూసుకుంట్ల



**మునుగోడు, మార్చి 24 (మనం న్యూస్) :**
నియోజకవర్గ కేంద్రమైన మునుగోడు మండల కేంద్రంలో నిర్మాణం పూర్తి చేసుకున్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎట్టకేలకు మునుగోడు శాసనసభ్యుడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో కార్యాలయాన్ని ప్రారంభించారు. ఇకనుండి క్యాంపు కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండనున్నట్లు ఆయన తెలిపారు. తన పదవీకాలంలోనే శంకుస్థాపన గావింపబడి తిరిగి తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే ప్రారంభించుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అనంతరం ఆ సత్య ఫంక్షన్ హాల్ లో జరిగిన కార్యక్రమంలో ఉత్తమ గ్రామపంచాయతీలుగా ఎంపికైన 16 గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులను సన్మానించి ప్రశంసా పత్రాలు మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా గ్రామాల రూపురేఖలు మారిపోయాయన్నారు. అవార్డు గెలుచుకున్న గ్రామ పంచాయతీల సర్పంచులు కార్యదర్శులు ఇతర సిబ్బందిని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్ ఎంపీడీవో ఏ జానయ్య, మండల పంచాయతీ అధికారిని సుమలత రెడ్డి ,సూపరిండెంట్ విజయకుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, కార్యదర్శులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## – బిజెపి ఎస్సీ మోర్చా డిమాండ్



**మునుగోడు, మార్చి 24 (మనం న్యూస్) :**
గ్రామపంచాయతీ కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు మహేశ్వరం గాలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ మోర్చా జిల్లా కమిటీ పిలుపుమేరకు శుక్రవారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఆరు నెలలుగా పెండింగ్ లో ఉన్న కార్మికుల జీతాలను వెంటనే విడుదల చేయాలన్నారు జీవో నెంబర్ 60 ప్రకారం కార్మికులకు 16,500 కారోబార్ బిల్ కలెక్టర్లకు 19,500 చొప్పున వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు .గ్రామపంచాయతీలలో అమలవుతున్న మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని పీఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సూపరిండెంట్ విజయకుమార్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి వేదాంతం గోపీనాథ్, నాయకులు నీరుడు రాజారాం, పందుల సైదులు, దుబ్బ జల్లయ్య, ఏర్పుల క్రాంతి, దుబ్బ రాజశేఖర్, పందుల సంపత్, సంకు యాదగిరి, నడింపల్లి శేఖర్, పుల్కరం కిషన్, బోల్గూరి శ్రీకాంత్, అక్కినపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ సన్నాహక సమావేశం



**భువనగిరి, మార్చి 24 (మనం న్యూస్):**
యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఆధ్వర్యంలో ఏప్రిల్ 6 తేదీన భువనగిరి పట్టణంలో జరగబోయే వీర హనుమాన్ విజయ యాత్ర బైక్ ర్యాలీ విజయవంతం చేయాలని నల్గొండ రోడ్ లోని ఎం.ఎస్.ఆర్ గార్డెన్స్ లో శుక్రవారం సన్నాహక సమావేశం నిర్వహించి వీర హనుమాన్ విజయ యాత్ర ర్యాలీ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విశ్వహిందూ పరిషత్ యాదాద్రి జిల్లా కార్యదర్శి సుక్కల శ్రీశైలం మాట్లాడుతూ గ్రామ గ్రామాన యువత తరలివచ్చి ర్యాలీని విజయవంతం చేసి హిందూ సంఘటన శక్తిని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చామ రవీందర్ జిల్లా ఉపాధ్యక్షులు, పసుపునూరి మనోహర్, కర్రె ప్రవీణ్ , పట్టణ అధ్యక్షులు కేమోజు మల్లికార్జున్, జిల్లా సత్సంగ్ ప్రముక్ పెదగాని శ్రీనివాస్, భువనగిరి అంజయ్య, పాదరాజు మనోజ్, బజరంగ్ దళ్ జిల్లా కో కన్వీనర్ మేకల భాను, పృథ్వీరాజ్, పట్టణ కన్వీనర్ పొన్నాల వినయ్, మయూర్, అవినాష్, చందు, ఎర్రబోయిన నరేష్, రెడ్డబోయిన బాలరాజు, మేకల బాలు, హిందు వాహిని రాష్ట్ర నాయకులు గీస ఆనంద్, జిల్లా అధ్యక్షులు పంచందుల భరత్, కడారి శివ, తాడెం పాండు, సుధాగాని ఆంజనేయులు, కౌన్సిలర్లు బుర్ర రాకేష్, రత్నపురం బలరాం, పట్టణ అధ్యక్షులు పాదరాజు ఉమాశంకర్, సుర్వి శీను, పట్టణ కార్యదర్శి సాల్వేరు వేణు, సత్సంగ్ ప్రముఖ సతీష్, శ్రీనివాస్, ఏబీవీపీ మణికంఠ, రావుల సంతు, హిందు వాహిని చందు తదితరులు పాల్గొన్నారు.

# టీ బి వ్యాధిని నివారించవచ్చు




**గుండాల, మార్చి 24 (మనం న్యూస్) :**
టిబి సోకిన వ్యక్తి వైద్యుల సలహా లు సక్రమంగా పాటిస్తే వ్యాధిని పూర్తిగా నివారించవచ్చని యునాని వైద్యుడు యూనిస్ తెలిపారు శుక్రవారం రోజున ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఎవరైనా వ్యక్తికి లో జ్వరం ఆకలి కాకపోవడం దగ్గు వచ్చి మూడు వారాలైన తగ్గకపోతే ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించుకొని టీబీ వ్యాధి అని నిర్ధారణకు వచ్చినప్పుడు వైద్యుల సలహా మేరకు మూడు నెలలు కానీ ఆరు నెలలు కానీ 9 నెలలు కానీ మందులు వాడినట్లయితే పూర్తిగా టీబి నీ నివారించవచ్చని తెలిపారు ముఖ్యంగా పౌష్టిక ఆహారం పాలు పండ్లు గుడ్లు తీసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగులకు ఉచిత బస్ పాస్ పంపిణీ

## – విద్యార్థులకు ఉచిత బస్ పాసులను అందిస్తున్న టై అండ్ డై అధ్యక్షుడు తడక రమేష్.



**భూదాన్ పోచంపల్లి, మార్చి 24 (మనం న్యూస్):**
పురపాలక కేంద్రంలో శుక్రవారం టై అండ్ డై అసోసియేషన్ ఆధ్వర్యంలో యాదగిరిగుట్ట బస్ డిపో వారి సౌజన్యంతో వికలాంగులకు ఉచిత బస్సు పాసుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు తడక రమేష్ విద్య వికలాంగులకు ఉచిత బస్సు పాస్ లను అందించారు.ఈ సందర్భంగా సుమారు మండల, పట్టణ వ్యాప్తంగా ఉన్న 106 మంది వికలాంగులకు బస్సు పాస్ లను అందించారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి భారత లవ కుమార్, ఉపాధ్యక్షులు దోరణాల శేషగిరి, సహాయ కార్యదర్శి కర్నాటి నరసింహ, కోశాధికారి భోగ విష్ణు, సభ్యులు సీత లక్ష్మణ్ ఈ పూరి ముత్యాలు, ముస్కూరి నరసింహ, గుండు ఉప్పలయ్య గంజి బాలరాజ్ ,సీతా భవాని, ఆర్టీసీ డిపో ప్రెసిడెంట్ మేనేజర్ హుస్సేన్, ఇంచార్జ్ వెంకటేష్, జూనియర్ అసిస్టెంట్ పెండెం పాండురంగం తదితరులు పాల్గొన్నారు.

# సహకార బ్యాంకు ఆత్మీయ సమ్మేళనంలో హాజరైన మండల ప్రజా ప్రతినిధులు



**గుండాల, మార్చి 24 (మనం న్యూస్) :**
డి సి సి బి బ్యాంకు పాలకవర్గం మూడు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం రోజున నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సహకార బంధువుల ఆత్మీయ సమ్మేళనంలో గుండాల మండల ప్రజా ప్రతినిధులు ఎంపీపీ తాండ్ర అమరావతి శోభన్ జిల్లా కోఆప్షన్ సభ్యుడు ఎం.డి ఖలీల్ పి ఎస్ సి ఎస్ చైర్మన్ లింగాల భిక్షం వైస్ చైర్మన్ పురుగుల యాదలక్ష్మి వైస్ ఎంపీపీ మహేశ్వరం మహేందర్ రెడ్డి మార్కెట్ వైస్ చైర్మన్ మూగల శ్రీనివాస్ మాజీ జెడ్పిటిసి మందడి రామకృష్ణారెడ్డి మాజీ ఎంపీపీ సంఘ వేణుగోపాల్ గోలుకొండ రాములు హాజరై డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డిని ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు.

# శాస్త్రోక్తంగా ఉంజల్ సేవ

## – స్వామివారి నిత్య రాబడి రూ. 19,75,742



**యాదగిరిగుట్ట, మార్చి 24 (మనం న్యూస్) :**
యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం సాయంత్రం ఆండాళ్ అమ్మవారి తిరువీధి ఉంజల్ సేవ వైభవంగా నిర్వహించారు. అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో ప్రత్యేకంగా అలంకరించి ఆలయ మాడ తిరువీధులలో ఊరేగించారు. అనంతరం అద్దాల మంటపంలో అమ్మవారిని అజిష్టింపజేసి ఊంజల్ సేవ జరిపించారు. ప్రధానాలయంలో ఉదయం నుండి సాయంత్రం నిత్య కైంకర్యాలు శాస్త్రంగా నిర్వహించారు. అంత ప్రాకారమంటపంలో నరసింహ హోమం తిరు నిత్య కళ్యాణం ఘనంగా నిర్వహించారు...... యాదగిరిగుట్ట దేవస్థానం కు వివిధ శాఖల నుండి పూజల ద్వారా స్వామివారికి నిత్య రాబడి 19,75,742 వచ్చినట్టు ఆలయ అధికారులు తెలిపారు. శుక్రవారం శ్రీ స్వామివారిని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ కె తిరుమల రెడ్డి కుటుంబ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

# గ్రామీణ ప్రాంతాల్లో కబడ్డీ క్రీడకు ఎంతో ఆదరణ ఉంది

## – నామ నరసింహారావు



**కోదాడ, మార్చి 24 (మనం న్యూస్) :**
కోదాడ కేఆర్ఆర్ డిగ్రీ కళాశాల మైదానం లో కోదాడ గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారుల ఆధ్వర్యంలో శుక్రవారం ప్రపంచ కబడ్డీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కబడ్డీ అసోసియేషన్ సూర్య పేట జిల్లా ప్రధాన కార్యదర్శి నామా నరసింహారావు పాల్గొని మాట్లాడుతూ ఒక గ్రామీణ క్రీడ కబడ్డీ నేడు ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ పొంది ప్రో కబడ్డీ స్థాయి లో ముందుకు వెళ్లడం నిజంగా చాలా గర్వంగా ఉందన్నారు.రానున్న రోజుల్లో ఒలింపిక్స్ లో కూడా మనం కబడ్డీ క్రీడను మనం చూడొచ్చు అన్నారు.అనంతరం కేక్ కట్ చేసి క్రీడాకారులు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గోల్డెన్ స్పోర్ట్స్ క్లబ్ క్రీడాకారులు వినయ్,సైదులు,ప్రేమ్ చంద్,రమేష్,నవీన్,వేణు తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి



**వలిగొండ, మార్చి 24, ( మనం న్యూస్) :** వలిగొండ మండలం మొగిలి పాక గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ నిర్మాణం కొరకు భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి శంకుస్థాపన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ మల్లికార్జున స్వామి వారి ఆశీర్వాదం ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ఆయన ఆకాంక్షించారు గ్రామాలలో భక్తిశ్రద్ధలతో ఎలాంటి ఆలయాలను నిర్మించుకోవడం సంతోషించదగ్గ విషయమని ఆయన అన్నారు ఆలయ నిర్మాణం కొరకు తన సహాయ సహకారాలు కూడా ఉంటాయని ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముద్దసాని శశికళ బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్ వలిగొండ ఎంపీటీసీ పలుసం రమేష్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శి ఐ టి పాముల రవీంద్ర రత్నయ్య వలిగొండ పట్టణ అధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి మత్స్యగిరి గుట్ట మాజీ చైర్మన్ ముద్దసాని కిరణ్ రెడ్డి రెడ్ల రేపాక ఎంపీటీసీ మల్లేష్ యాదవ్ నాయకులు మాదా శంకర్ గౌడ్ గ్రామస్తులు పాల్గొన్నారు .

## బాధిత కుటుంబానికి బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేసిన ఎమ్మెల్యే భగత్



**హాలియా, మార్చి 24 (మనం న్యూస్) :** హాలియా ఎమ్మెల్యే క్యాప్ కార్యాలయం లో గుర్రంపోడు మండలం, తనేదార్ పల్లి గ్రామానికి చెందిన బొల్లు శేఖర్ రెడ్డి గారు రోడ్డు ప్రమాదంలో ప్రమాదవశాత్తు మృతి చెందడం వలన పార్టీ సభ్యత్వం కలిగి ఉండడం వలన రూ.2,00,000 విలువగల బిఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును బాధితుని కుటుంబానికి అందజేసిన నాగార్జునసాగర్ శాసనసభ్యులు నోముల భగత్ కుమార్. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మంచికంటి వెంకటేశ్వర్లు, మండల పార్టీ అధ్యక్షులు గజ్జల చిన్నారెడ్డి, వైస్ ఎంపీపీ వజ్జ దనంజయ, మండల ప్రధాన కార్యదర్శిచంద్రశేఖర్ పాల్గొన్నారు ..

## నిరుద్యోగులకు అండగా బండి సంజయ్ చేపట్టబోయే మహాధర్నాని జయప్రదం చేయాలి

### – గూడూరు నారాయణ రెడ్డి



**బీబీనగర్, మార్చి 24 (మనం న్యూస్) :** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో ఇందిరా పార్క్ వద్ద శనివారం (నేడు) ఉదయం 10 గంటలకు నిరుద్యోగ మహాధర్నా కార్యక్రమంలో నియోజకవర్గం నుంచి నిరుద్యోగ యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు గూడూరు నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ తన కొడుకు కేటీఆర్ ని కేబినేట్ నుండి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ, టిఎస్ పిఎస్సి పేపర్ లీకేజీ వలన నష్టపోయిన నిరుద్యోగులకు ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున నష్టపరిహారాన్ని ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతో పాటు పేపర్ లీకేజీ ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలనే డిమాండ్స్ తో మహాధర్నా కార్యక్రమాన్ని బండి సంజయ్ కుమార్ చేపట్టబోతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి భువనగిరి అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, బీబీనగర్ మండల పార్టీ అధ్యక్షుడు సురకంటి జంగారెడ్డి, వలిగొండ మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్ గౌడ్, కౌన్సిలర్ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ పంచాయతీ అవార్డులను అందజేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**కేతేపల్లి, మార్చి 24 (మనం న్యూస్):** జాతీయ పంచాయతీ అవార్డుల ప్రధానోత్సవం పురస్కరించుకొని కేతపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుంచి ఎంపిక అయిన గ్రామ పంచాయతీలకు అవార్డుల ప్రధానోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై సర్పంచులను సన్మానించి,మెమెంటో అందజేశారు.ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీలకు అవార్డుల బహుకరణ



**మాడుగులపల్లి, మార్చి 24 (మనం న్యూస్) :** మండల పరిధిలో మండల పరిషత్ కార్యాలయంలో దీనదయాళ్ పంచాయతీరాజ్ ఉపాధ్యాయ సతత్ వికాస్ పురస్కార నేషనల్ పంచాయితీ అవారడ్స్ మండల స్థాయిలో ఎంపిక కాబడిన గ్రామపంచాయతీ అవార్డులు సర్పంచ్ కార్యదర్శులకు ఎంపీపీ విద్య రాజు అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం సాధన వల్లే గ్రామ పంచాయతీలు అభివృద్ధిలోకి వచ్చాయి ఈ అవారడ్స్ అందాయి అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా కో ఆప్షన్ నెంబర్ మోషన్ అలీ, ఎంపీడీవో జితేందర్ రెడ్డి , ఎంపీ ఓ రవికుమార్, ఏపీఓ శ్రీనివాసరెడ్డి, ఏపీ డీఎం నిజాముద్దీన్, ఐసిడిఎస్ నాగమణి, గ్రామ సర్పంచులు, లక్ష్మీ నరేందర్ రెడ్డి, మంగ యాదయ్య, కర్ణవనమ్మ ఇంద్రారెడ్డి, ఆగా అజార్,కార్యదర్శిలు, ఎంపీటీసీలు, ఫీల్ అసిస్టెంట్స్ ఆఫీస్ సిబ్బంది హాజరు కావటం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



**వలిగొండ, మార్చి 24 (మనం న్యూస్) :** భువనగిరి ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శుక్రవారం టిఆర్ఎస్ పార్టీ నాయకులు పంపిణీ చేశారు వలిగొండ పట్టణానికి చెందిన మహమ్మద్ మీరా జాన్స కు 60000 డేవిడ్ రాజ్ కు 60000 చిన్నం కమలమ్మకు 56000 అడిగాం ఉదయ్కు 40000 లక్ష్మికి 20000 మోతే నరసమ్మకు 12000 వీరందరికీ మొత్తం 2 లక్షల 48 వేల రూపాయలు చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు మొగుళ్ల శ్రీనివాస్ వలిగొండ ఎంపీటీసీ పలుసం రమేష్ మండల పార్టీ అధ్యక్షుడు తుమ్మల వెంకటరెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ఐటిపాముల రవీంద్ర వలిగొండ పట్టణ అధ్యక్షుడు ఎమ్మె లింగస్వామి నాయకులు కొండూరు వెంకటేశం లక్ష్మయ్య సోమన బోయిన సతీష్ పలుసం రాజు నరసింహ ప్రకాష్ రెడ్డి శాంతి కుమార్ పబ్బు స్వామి పోలెపాక బిక్షపతి పబ్బు వెంకటరమణ పల్లెర్ల రామచంద్రం తదితరు పాల్గొన్నారు.

## దస్తగిరిని సన్మానించిన నిడుమనూరు మార్కెట్ కమిటి చైర్మన్ చంద్రారెడ్డి



**త్రిపురారం, మార్చి 24 (మనం న్యూస్) :** భారతీయ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) నాగార్జునసాగర్ నియోజకవర్గ మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శిగా షేకు దస్తగిరి నూతనంగా నియమితులైన త్రిపురారం మండల కేంద్రానికి చెందిన షేక్ దస్తగిరి గారినీ శాలువాతో సన్మానించి, అభినందనలు తెలిపిన నిడమనూరు మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి , బీఆర్ఎస్ త్రిపురారం మండల అధ్యక్షులు బహునుతుల నరేందర్, మాజీ ఎంపీపీ ధూళిపాల రామచంద్రయ్య, త్రిపురారం మండల నాయకులు పెద్ద బోయిన శ్రీనివాస్ యాదవ్, నగిరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులను మోసం చేస్తున్న ప్రభుత్వం

### – బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణ రెడ్డి

**వలిగొండ, మార్చి 24 (మనం న్యూస్) :** పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు వేతనాలు ఇవ్వకుండా ముఖ్యమంత్రి కెసిఆర్ మోసం చేస్తున్నారని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు గూడూరు నారాయణరెడ్డి అన్నారు శుక్రవారం వలిగొండ మండలంలోని మాందాపురం గ్రామపంచాయతీ కార్మికులను కలిసి వారికి రావలసిన వేతనాలకు సంబంధించి వివరాలను వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు నెలలుగా తెలంగాణ ప్రభుత్వం పంచాయతీలకు వచ్చే నిధులకు సంబంధించి ఖాతాను నిలిపివేయడంతో పారిశుధ్య కార్మికులు వేతనాలు సమయానికి రాక వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు అదేవిధంగా కేంద్ర ప్రభుత్వం ద్వారా గ్రామ పంచాయతీలకు నిధులు ఇస్తుంటే మేమే ఇస్తున్నామని కేసీఆర్ ప్రభుత్వం చెప్పుకుంటూ ప్రజలను మోసం చేస్తుందని ఆయన ఆరోపించారు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులు రద్దుచేసి దళిత బంధు పేరుతో దళితులకు ఆశ చూపి కనీసం గ్రామానికి ఒక్కరికి కూడా దళిత బంధు ఇవ్వకుండా దళితులను మోసం చేస్తున్నాడని ఆయన బి ఆర్ ఎస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే వేతనాలను విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు కుసంగి విజయ్ సోలిపురం జనార్దన్ రెడ్డి వేణు రంజిత్ పవన్ శ్రీకాంత్ సందీప్ నర్సింహ పంచాయతీ కార్మికులు శ్యామల మల్లేష్ పాండు తదితరులు పాల్గొన్నారు.



## సైదులు కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి



**కేతేపల్లి, మార్చి 24 (మనం న్యూస్):** కేతేపల్లి మండలం గుడివాడ గ్రామంలో అనారోగ్యంతో మరణించిన గద్దపాటి సైదులు మృతదేహానికి పులమాల వేసి, కుటుంబ సభ్యులను పరామర్శి ంచి పదిహేను వేల రూపాయిలు ఆర్థిక సహాయం చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య. ఈ కార్యక్రమంలో గుడివాడ సర్పంచ్ శ్రావణ్,నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో సంక్షేమ పథకాలు అమలు

## – 35 ఏళ్లలో జానారెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదు
## – బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనంలో నాగార్జునసాగర్ ఎమ్మెల్యే నోముల భగత్‌కుమార్

**త్రిపురారం, మార్చి 24 (మనం న్యూస్) :** ముఖ్యమంత్రి బీఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షులు కేసీఆర్ , పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు త్రిపురారం మండల కేంద్రం, అనుముల నర్సింహా రెడ్డి సుశీల ఫంక్షన్ హాల్ లో మండల పార్టీ అధ్యక్షుడు బహుళతుల నరేందర్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ , జిల్లా జడ్పీ చైర్మన్ బండా నరేందర్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ అభివృద్ధి చైర్మన్ రేగట్టే మల్లికార్జున రెడ్డి

**హైలెట్స్ పాయింట్స్ :**

భారీగా తరలివచ్చిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ అన్ని రంగాలలో అభివృద్ధి చెందింది.దేశంలో ఎక్కడా లేనివిధంగా మన తెలంగాణ రాష్ట్రంలో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలు తెలంగాణ అభివృద్ధిని అడ్డుకునేందుకు కేంద్రం కుట్ర సకలజనుల సమ్మె ఆత్మబలిదానాల సాక్షిగా సాధించుకున్న తెలంగాణను ఇబ్బందులకు గురిచేస్తూ తెలంగాణ అస్తిత్వాన్ని దెబ్బతీసేందుకు కాంగ్రెస్, బిజెపి నాయకుల కుటిల యత్నాలు 35 ఏళ్లలో జానారెడ్డి నాగార్జునసాగర్ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదు.దివంగత శాసనసభ్యులు గుండేబోయిన రామ్మూర్తి యాదవ్, నోముల నరసింహయ్య, ఆధ్వర్యంలోనే నాగార్జునసాగర్ నియోజకవర్గ అభివృద్ధి వర్ధకాలువ తీసుకొచ్చిన ఘనత రామ్మూర్తి యాదవ్ ది అయితే కాలువను పూర్తి చేయించి బీడు భూములకు సాగు నీరు అందించిన ఘనత నోముల నర్సింహయ్య బిఆర్ఎస్ పార్టీది జానారెడ్డి 18 ఏళ్లుగా మంత్రి పదవి లో ఉన్న ఒక డిగ్రీ కళాశాల కూడా తీసుకురాలేక పోయారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నాగార్జునసాగర్ జలాశయం నుంచి కుడికాలువ ద్వారా ఆంద్రోల్లు నీళ్ల దోపిడికి పాల్పడ్డ జానారెడ్డి నోరుమేదుపలేదు. 2018లో బిఆర్ఎస్ పార్టీ గెలిచిన తర్వాతనే సాగర్ నియోజకవర్గ అభివృద్ధికి అడుగులు గడిచిన రెండేళ్ల కాలంలో 1500 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వం ఇస్తున్న రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, దళిత బంధు, ఆసరా పింఛన్ల పై నియోజకవర్గ వ్యాప్తంగా జరిగిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై ఊరూరా, వాడవాడ చర్చ పెట్టాలి.కాంగ్రెస్, బిజెపి నాయకుల మాటలు విని మోసపోవద్దు ఈసారి ప్రజలు మోసపోతే మళ్లీ 18



ఏళ్లు గోసపడక తప్పదు పేద ప్రజల అభ్యున్నతి దేశ ప్రజల కోసమే బిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు మోడీ బెదిరింపులకు సిబిఐ, ఈడి దాడులకు భయపడేది లేదు.

**ప్రజలు ఆశీర్వదిస్తే బిఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రావడం తథ్యం**

ఈ కార్యక్రమం లో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర మాజీ ఆప్కాబ్ చైర్మన్ యడవెల్లి విజేందర్ రెడ్డి, పెద్దవురా జడ్పిటిసి అబ్బీడి కృష్ణారెడ్డి,ఎంపీపీ బొల్లం జయమ్మ,మార్కెట్ చైర్మన్లు మర్ల చంద్రారెడ్డి,జవాజి వెంకటేశ్వర్లు, పెద్దవురా మండల పార్టీ జాటావత్ రవి నాయక్, మాజీ ఎంపీపీ ధూళిపాల రామచంద్రయ్య,మాజీ మార్కెట్ చైర్మన్లు యడవెల్లి మహేందర్ రెడ్డి, కామర్ల జానయ్య, పిఎసిఎస్ జిల్లా డైరెక్టర్ జయరాం నాయక్, స్థానిక సర్పంచ్ అనుముల శ్రీనివాస్ రెడ్డి, దళిత బంధు జిల్లా డైరెక్టర్ మడుపు వెంకటేశ్వర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద బోయిన శ్రీనివాస్ యాదవ్, కర్ణ బ్రహ్మ రెడ్డి, కలకొండ వెంకటేశ్వర్లు,పామోజు వెంకటా చారి, జంగిలి శ్రీనివాస్,పిఎసిఎస్ చైర్మన్లు గోపగాని భాస్కర్, నాగేందర్ రెడ్డి, పాక్స్ మాజీ చైర్మన్ నర్సిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు మాదా ధనలక్ష్మి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆవిరెళ్ల సైదులు, యూత్ అధ్యక్షుడు రవి, ట్రసెల్ అధ్యక్షుడు చందు నాయక్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ దస్తగిరి,ఎంపీటీసీ అంబంటి రాము, సర్పంచులు కలగాని శ్రవణ్,అడివయ్య, సుభాష్ రెడ్డి, రమేష్ రెడ్డి,వంగాల అలివేలు,వెంకట్ రెడ్డి,మట్టయ్య మరియు బిఆర్ఎస్ నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీపై అనర్హత వేటు దుర్మార్గపు చర్య..

## – కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని మోడీ దిష్టిబొమ్మ దగ్ధం

**భువనగిరి, మార్చి 24 (మనం న్యూస్) :**

భువనగిరి పట్టణంలో శుక్రవారం కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై పార్లమెంటులో అనర్హత వేటు వేయడం ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షాల నియంతృత్వానికి నిదర్శమని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు నల్ల బ్యానర్ తో నిరసన తెలియజేయడం జరిగింది. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి చీకటి రోజు అని రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయడం దుర్మార్గపు చర్య అని, నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఎమర్జెన్సీ రోజులు దగ్గర పడుతున్నాయని, ప్రజలలో కాంగ్రెస్ పార్టీకి రాహుల్ గాంధీకి ప్రజా ఆదరణ పొందుతుందని జీర్ణించుకోలేకనే దుర్మార్గపు చర్యలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం పాల్పడుతుందని, ఈదేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ ప్రాణత్యాగాలు చేసిన కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీ సూరత్ కోర్టులో జైలు శిక్ష విధించడం, కోర్టును గౌరవిస్తూ బిజెపి ప్రభుత్వానికి క్షమాపణ కోరనని న్యాయస్థానంలో పోరాటం




చేస్తానని స్పష్టంగా తెలియజేసిన మహోన్న వ్యక్తి రాహుల్ గాంధీ అని అన్నారు. పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు పడిగెల ప్రదీప్ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ జహంగీర్, పీసీసీ డేల్ గేట్ తంగళ్ళపల్లి రవికుమార్, చల్లగురుగుల రఘుబాబు, సత్యనారాయణ, యువజన కాంగ్రెస్ నాయకులు దర్గాయి దేవేందర్, కొండల్, దాసరి మధు, బట్టు మహేందర్, శ్రవణ్, ఉపసర్పంచ్ వెంకటేష్, కాల్య నాగరాజు, బైశెట్టి రవీందర్, మల్లారెడ్డి, అంగడి నాగరాజు, కాకునూరి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# నూరు శాతం పన్ను వసూలు చేయాలి

**చండూరు, మార్చి 24 (మనం న్యూస్) :**

2022–23 ఆర్థిక సంవత్సరముకు సంబంధించిన ఇంటి పన్నులు నూరు శాతం వసూలు చేయుటకు వార్డుల వారీగా స్పెషల్ టీమ్ లను కేటాయించి వసూలు చేయడం జరుగుతుంది అని మున్సిపల్ కమిషనర్ ఖాజామోహిద్దీన్ శుక్రవారం ప్రకటన తెలిపారు. కానీ ఆర్థిక సంవత్సరం ముగియడానికి ఇంకా 6 రోజుల గడువు ఉన్నపటికీ 59% మాత్రమే వసూలు చేయడం జరిగింది అని మిగతా 41% శాతం వసూలు చేయుటకు వార్డు వారీగా అస్థి పన్ను జప్తుల టీమ్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆస్తులను జప్తు చేయకముందే పన్ను చెల్లించి పట్టణ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.



# మున్సిపాలిటీలోని ప్రతి వార్డులో మౌలిక వసతులను మెరుగుపరుస్తా

## – ఎమ్మెల్యే పైళ శేఖర్ రెడ్డి

**భువనగిరి, మార్చి 24 (మనం న్యూస్):**



భువనగిరి మున్సిపాలిటీలోని ప్రతి వార్డును పరిశీలించి వార్డులలో మౌలిక వసతులను మెరుగుపరుస్తా అని ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణంలో ఉదయం 8 వార్డు జంఖన్ గూడ చౌరస్తా నుండి శ్రీరామ్ నగర్ మరియు బ్రహ్మంగారి గుడి వాడలలో పర్యటిస్తూ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వార్డులలో గల డ్రైనేజ్ సమస్య లను, సిసి రోడ్ సమస్యలను మరియు కరెంటు స్తంభాల సమస్యను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం సభా స్థలాన్ని పరిశీలించిన టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు , రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చేర్మెన్ కంచర్ల రామకృష్ణారెడ్డి

**మోత్కూరు, మార్చి 24 (మనం న్యూస్) :**



ఈనెల 31 న మోత్కూరు మండలం లో జరగబోయే బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి సభ స్థలిని శుక్రవారం రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణా రెడ్డి పరిశీలించారు వారితోపాటు. సింగిల్ చైర్మన్ కంచర్ల అశోక్ రెడ్డి, కౌన్సిలర్,మున్సిపల్ అధ్యక్షుడు బొడ్డుపల్లి కళ్యాణ్ చక్రవర్తి,మండల పార్టీ అధ్యక్షుడు పొన్నెబోయిన రమేష్,రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు కొండా సోంమల్లు,మున్సిపల్ వైస్ చైర్మన్ బోల్లేపల్లి వెంకటయ్య,మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తీపిరెడ్డి మేఘారెడ్డి,సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు రాంపాక నాగయ్య, మాజీ ఎంపీటీసీ జంగ శ్రీను తదితరులున్నారు.

# ఐసీడీఎస్ ఆధ్వర్యంలో చిరుధాన్యాలు, పెరటి తోటలపై వ్యాసరచన పోటీలు

**త్రిపురారం, మార్చి 24 (మనం న్యూస్) :**



త్రిపురారం మండలం పరిధిలోగల కస్తూరిబా స్కూల్ నందు మరియు చెన్నయ్.పాలెం స్కూల్ నందు రూప్ల తండాస్కూల్ నందు మరియు త్రిపురారం హైస్కూల్ గల విద్యార్థిని విద్యార్థులకు చిరుధాన్యాలు మరియు పెరటి తోట పెంపకాలపై వ్యాసరచన పోటీలు క్విజ్ కాంటెస్ట్ నిర్వహించడం జరిగింది తదుపరి పాఠశాల పోటీలో పాల్గొన్న విద్యార్థులకు కస్తూరిబా పాఠశాల స్పెషల్ ఆఫిసర్ విజయలక్ష్మి చేతుల మీదుగా ప్రథమ ద్వితీయ తృతీయ భహుమతులు అందచేయడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయినులు ఐసిడిఎస్ సూపర్.వైజర్స్ ఎస్కె. ఫరీద బేగం గారు విజయలక్ష్మి అంగన్వాడి టీచర్స్ హల్పర్స్ యువకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎం కేసిఆర్ ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలారు

**పెన్ పహడ్ మార్చి 24 మనం న్యూస్:**



సిఎం కేసిఆర్ రాష్ట్ర ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేసారని టిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మాచారం గ్రామం నుండి గుండెపుకుంట తండా, నుర్జాహన్‌పేట వరకు పాదయాత్ర సాగింది. 34వ రోజు 411 కిలో మీటర్లు పూర్తి చేసుకున్న సందర్భంగా పటేల్ మాట్లాడుతూ.... గత 9 సంవత్సరాలుగా ఏ రోజైన మంత్రి జగదీష్‌రెడ్డి తండాలను సందర్శించి సమస్యలను పరిష్కరించారని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన సోనియాగాంధీ రాష్ట్ర ప్రజల గుండెల్లో చిరస్మరణీయంగా ఉండిపోతారని, సాధించుకున్న తెలంగాణ కుటుంబ పాలనగా మారిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే పేట ప్రాంతానికి గోదావరి జలాలతో 90 శాతం భూములకు నీరు అందేలా కాలువలు తొవ్వించిన ఘనత హస్తం పార్టీదేనని గుర్తు చేశారు. ఈ పాదయాత్రలో ఆ పార్టీ నాయకులు బచ్చుపల్లి నాగేశ్వరరావు, నామ ప్రవీణ్, ఫరుక్, యాట ఉపేందర్, ఎంపిటిసి పవన్, స్వామినాయుడు, పరుషురాములు, వెంకట్‌రెడ్డి, శ్రీరాములు, శ్రీకాంత్, దేవిరెడ్డి, తదితరులు పాల్గోన్నారు.

# అభివృద్ధితోనే గ్రామస్వరాజ్యం

- గ్రామపంచాయితీల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం
- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- ఉత్తమ గ్రామపంచాయితీలకు అవార్డులు పంపిణీ

**హుజూర్‌నగర్,మార్చి24,మనంన్యూస్:** గ్రామపంచాయితీల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యమని గ్రామాల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ప్రతినెల నిధులను విడుదల చేస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. పట్టణంలోని గిరిజన భవనంలో శుక్రవారం నియోజకవర్గ పరిధిలోని పంచాయితీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఉత్తమగ్రామపంచాయితీలుగా ఎన్నికైన వారికి బహుమతులు, పురస్కారాలు అందించే కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హజరై మాట్లాడుతూ..... గత ప్రభుత్వాల హయంలో గ్రామాల్లో అభివృద్ధి జరగక ఎక్కడవేసిన గొంగలి అక్కడే అన్న చందంగా మారిందని బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో గ్రామాల్లో వెలుగు వచ్చాయన్నారు. పట్టణాలకు దీటుగా సీసీరోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు, త్రాగునీటి వసతి, వీధి లైట్లు, పల్లెప్రకృతి వనాలు, హరితహారం, డంపింగ్‌యార్డులు, ప్రాథమిక విద్య, ఆరోగ్యం, పారిశుద్యం వంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఉత్తమ గ్రామపంచాయితీలుగా ఎన్నికైన సర్పంచ్‌లను, అధికారులను శాలువ, గజమాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వెంకారెడ్డి, జెడ్పీచైర్మన్ గుజ్జా దీపిక యుగంధర్, ఎంపీపీలు గూడెపు శ్రీనివాస్, పెండెం సుజాత శ్రీనివాస్, పార్వతికొండనాయక్, గోపాల్‌నాయక్, కొట్టే పద్మాసైదేశ్వర్‌రావు, జెడ్పీటీసీలు కొప్పుల సైదిరెడ్డి, బుజ్జి మోతీలాల్‌నాయక్, పోరెడ్డి శైలజరవీందర్‌రెడ్డి, రాపోలు నర్సయ్య, మండలస్థాయి అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు, పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.



# అంగన్‌వాడి కేంద్రాల్లో పోషణ మేళ



**పాలకీడు/గరిడేపల్లి,మార్చి24,మనంన్యూస్:** అంగన్‌వాడి కేంద్రాల్లో శిషువులకు, గర్భిణీలకు, బాలింతలకు, కిశోరబాలికలకు పోషణ విలువలతో కూడిన ఆహారం అందించాలని ఉప ఎంపీపీ పిన్నెల్లి ఉపేందర్‌రావు, సర్పంచ్ బోగాల వీరారెడ్డి అన్నారు. మండల పరిధిలోని బొత్తలపాలెం, పాలకీడు గ్రామాల్లో శుక్రవారం అంగన్‌వాడి 1,2వ కేంద్రంలో నిర్వహించిన పౌష్టికాహార పంపీణీ అవగాహణ సదస్సుకు ముఖ్యఅతిథులుగా హజరై మాట్లాడుతూ... పోషకలోపం ఉన్న పిల్లలకు అంగన్‌వాడి కేంద్రాల ద్వారా సంపూర్ణ ఆరోగ్యం కోసం పోషకాహారం అందిస్తుందన్నారు. ఇట్టి ఆవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల హెచ్ఎం. భరణి, శ్రీను, అంగన్‌వాడి టీచర్లు ప్రేమలత, జానకమ్మ, కార్యదర్శి బాబు తదితరులు పాల్గొన్నారు. గరిడేపల్లిలో..... మండల పరిధిలోని కీతవారిగూడెం గ్రామం అంగన్‌వాడి కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన పోషణమేళ ర్యాలీలో పాఠశాల హెచ్ఎం. వీరనారాయణ, అంగన్ వాడి టీచర్లు మల్లమ్మ, సైదమ్మ, నారాయణమ్మ, ఆశవర్కర్లు రాంబాయి, సుధ, ఈశ్వరమ్మ, కిషోరబాలికలు పాల్గొన్నారు.

# ఐఎఫ్‌టీయూ జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

- అధ్యక్షులుగా కామళ్ళ నవీన్ – ప్రధాన కార్యదర్శిగా గంట నాగయ్య

**గరిడేపల్లి,మార్చి24,మనంన్యూస్:** భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎప్‌టీయూ జిల్లా 5వ మహసభలు మండల కేంద్రంలో శుక్రవారం జరిగాయి. ఈ సమావేశంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కామళ్ళ నవీన్, ఉపాధ్యక్షులుగా వెంకన్న, సైదులు, శ్రీను, ప్రధాన కార్యదర్శిగా గంట నాగయ్య, సహయ కార్యదర్శులుగా నర్సింహరావు, మధు, శివ, కోశాధికారిగా నర్సమ్మలతో పాటు కార్యవర్గసభ్యులుగా ఎస్‌కే. మీరా, లింగయ్య, రాంనర్సయ్య, అమృత, మధుకుమార్, దుర్గాప్రసాద్, శ్రీను, మంగమ్మ, గోపాల్‌లను ఎన్నుకున్నారు. ఐఎఫ్‌టీయూ రాష్ట్ర కార్యదర్శి ఆర్. జనార్ధన్ ఆద్వర్యంలో వీరి ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం 4లేబర్ కోడ్‌లను తక్షణమే రద్దు చేయాలని అసంఘటిత కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని



కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానాలను రద్దు చేసి శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని, గ్రామపంచాయితీ కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని పలు తీర్మాణాలు చేశారు.

# ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలి



**నడిగుడెం మార్చి 24 మనం న్యూస్:**

కొదాడు శాసన సభ్యుడు బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశానుసారం ఈ నెల 26 తేది ఆదివారం మండల పరిధిలోని వల్లభపూరం గ్రామంలో జరిగే మండల ఆత్మీయ సమ్మేళనానికి బిఆర్ఎస్ నాయకులు ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా హజరు కావాలని ఆ పార్టీ మండల నాయకులు గడ్డెం మల్లేష్‌యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ.... బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలను గడపగడపకు తీసుకెళ్లి పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రయ్య, పుల్లయ్య, వెంకన్న, నాగారాజు, శ్రీను, సతీష్, మహేష్, వెంకటేశ్వర్లు, వీరేషం, మురళీ, స్వామీ రాజు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాన్ని పట్టించుకోని సర్పంచి

- గ్రామ ప్రజలు ఆరోపణలు



**మాడుగులపల్లి, మార్చి 24 (మనం న్యూస్) :** మాడుగుల పల్లి మండలం పూసలపాడు గ్రామంలో గత సంవత్సరం పైగా మంచినీటి థాంక్యూ ను శుభ్రపరచకపోవడంతో. ట్యాంక్ లో తెల్లటి పురుగులు, క్రీములు, పాకూరు, వివిధ క్రీములు ఉన్నాయని గ్రామస్తులు ఆరోపిస్తున్నార ు. గ్రామస్తులు మాట్లాడుతూ ట్యాంక్ పై భాగంలోకి ఎక్కాలన్నా నాణ్యతలేని మెటీరియల్తో ట్యాంక్ కట్టడం తో మెట్లు విరిగిపోతున్నాయి. గ్రామ ప్రజలు ఈ ట్యాంక్ నుంచి వచ్చిన నీటిని తాగి రోగులపాలు అవుతున్నారు. గ్రామ ప్రజలు ఈ విషయాన్ని సర్పంచ్ దగ్గరికి తీసుకెళ్లగా నిమ్మకు నీరు ఎత్తినట్లు ఎవరిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

# రాష్ట్రంలో నిరుద్యోగ యువతకు అన్యాయం



**సూర్యాపేట టౌన్ మార్చి 24 మనం న్యూస్:** సిఎం కేసిఆర్ రాష్ట్ర ప్రజల అభివృద్ధిని గాలికి వదిలారని బిజేపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలో 7, 13, 17, 21, 26, 27, 35, 37, 38, 45, 46, 48 వార్డులలో ప్రధాన మంత్రి ఆయుష్మాన్ భారత్ క్యాంపులను ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో నిరుద్యోగ యువత వారి కన్నతల్లిదండ్రుల కలలను సాహకారం చేసేందుకు వేల రూపాయలు ఖర్చు చేసి రాజధాని కి వచ్చి ఎన్నో ఇబ్బందులు పడుతూ ఉద్యోగమే లక్ష్యంగా చదువుతున్న వారికి ప్రశ్న పత్రం లీకేజీ తీరని అన్యాయం చేశారని, దీనిని సిఎం కేసిఆర్ పట్టించుకోక పోగా కూతురిని లిక్కర్ స్కామ్ నుండి ఎలా రక్షించాలో అనే విషయంలో మాత్రం ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్నాడని, ఆకాల వర్షాలకు రైత ులు, కౌలు రైతులు పంట నష్టపోతే కొందరికి మాత్రమే న్యా య ం చేశారని, విమర్శించారు. ఈ కార్యక్రమంలో కర్నాటి కిషన్, ఎండి అబిద్, కట్కూరి కార్తిక్, సలిగంటి వీరేంద్ర, పల్స మల్సూ ర్, నరసింహ, అక్బర్, సైదులు, ఆరురి శివ, పాల్గొన్నారు.

# మంత్రి గుంటకండ్ల గెలుపుకు సైనికుల్లా పని చేయాలి



**సూర్యాపేట టౌన్ మార్చి 24 మనం న్యూస్:** రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి సూర్యాపేట అభివృద్ధి ప్రధాత గుంటకండ్ల జగదీష్‌రెడ్డి హ్యాట్రిక్ విజయానికి ప్రతి కార్యకర్త సైనికుల్లా పని చేయాలని బిఆర్ఎస్ పార్టీ 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్ అన్నారు. శుక్రవారం స్థానిక వార్డులోని గండూరి రామస్వామిజానకమ్మ వాటర్ ప్లాంట్ వద్ద ఆ పార్టీ ముఖ్య కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్న మంత్రి జగదీష్‌రెడ్డి పేట జిల్లాకు తలమానికంగా మెడికల్ కాళశాల, మెడికల్ హబ్‌గా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందని, ప్రశాంతమైన వాతవరణంలో ప్రజలు జీవిస్తున్నారని కొనియాడారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ కి ఓట్లు వేసి జగదీష్ రెడ్డి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు గండూరి కృపాకర్, కొండపల్లి సాగర్‌రెడ్డి, బండారు రాజ, కక్కిరేణి నాగయ్య, నూకల వెంకట్‌రెడ్డి, లక్ష్మణరావు, గిరి, శ్రీనివాస్, ఫణి, రమేష్, బిక్షం, వెంకటేష్, సందీప్, మణీ, సాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

**మోత్కూరు, మార్చి 24 (మనం న్యూస్) :** తుంగతుర్తి ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్ఆదేశానుసారం మోత్కూర్ మండలం రాగి బావి గ్రామానికి చెందిన పెసర సోమిరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడడం తో, ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన 32,500 చెక్కును శుక్రవారం మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు పొన్నెబొయిన రమేష్ అందజేశారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంపాక నాగయ్య మాజీ ఎంపిటీసీ పానుగుల్ల విష్ణుమూర్తి గ్రామ శాఖ అధ్యక్షుడు పసునూరి సత్తిరెడ్డి అరిగే సాయిలు రాంపాక రాములు రాంపాక మచ్చగిరి ఎన్నం మధుసూదన్ రెడ్డి పులగం దామోదర్ రెడ్డి ఎలుగు నర్సిరెడ్డి ఎలుగు యాదిరెడ్డి రాంపాక మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గుండెపురి శివాలయం భూమి పూజ



**తిరుమలగిరి మార్చి 24 మనం న్యూస్:** మండల పరిధిలోని గుండెపురి గ్రామంలో శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో నూతన శివాలయ నిర్మాణానికి స్థానిక శాసన సభ్యుడు గాదరి కిషోర్‌కూమార్ శుక్రవారం భూమి పూజనిర్వహించారు. అనంతరం గ్రామంలో రూ. 10లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్ల పనులకు శంకుస్థాపన, అదేవిధంగా రూ. 10లక్షల పల్లె పకృతి వనం, రూ. 21లక్షల వ్యయంతో నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి స్నేహలత, జడ్పీటిసి అంజలి, మార్కెట్ చైర్ పర్సన్ కొమ్మినేని స్రవంతి, వైస్ ఎంపిపి సుజాత, బిఆర్ఎస్ నాయకులు సంకెనపల్లి రఘునందన్‌రెడ్డి పాల్గొన్నారు.